

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 23 | మే | 2024 | పేజీలు : 4


## ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 22, ప్రజాజ్యోతి:*

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తోపాటు, ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లు,ఏ ఆర్ఓలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ రోహిత్ రాజ్

మిగతా 2 లో..

- రెవెన్యూ శాఖలో అవినీతి కంపు..
- భూ కబ్జాలు, సెటిల్మెంట్లు పుష్కలం
- ఇసుక మాఫియాకు అండగా ఉన్నది ఆయనే..
- గోదావరి, తాలిపేరు ఇసుకంత దొంగలమయం

# చర్ల గడ్డ... అక్రమాలకు అడ్డా..!




2 లో



■ భద్రాచలం/చర్ల, ప్రజాజ్యోతి

ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం అక్రమాలకు అడ్డాగా మారింది. ఇసుక దందాలు, భూ కబ్జాలు, సెటిల్మెంట్లు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. అరికట్టాల్సిన అధికారులు లంచా వతారాలుగా మారి అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. పూర్తి ఏజెన్సీ ప్రాంతాన్ని మైదానంగా మార్చేస్తున్నారనే బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అవినీతి అధికారుల కారణంగా రెవిన్యూ శాఖకు అవినీతి మరకలు అంటు తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లుతుందని తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ద్వితీయ శ్రేణి అధికారి ఒకరు ఇసుక అక్రమ రవాణాకు అండగా నిలవడంతో ఇసుకాసురులు బరితెగిస్తూ ఇసుక తోలకాలను చేపడుతున్నారు. గోదావరి, తాలిపేరు నదులను అడ్డాగా చేసుకొని ట్రాక్టర్ల ద్వారా ఇసుక తోలకాలు జరుపుతున్నారు. అధికారులు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుక, మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో సమావేశమైన జిల్లా ఎస్పీ



*కొత్తగూడెం క్రైమ్, మే 22, ప్రజాజ్యోతి:*

తెలంగాణ – ఛత్తీస్గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ నిషేధిత సిపిఐ మావోయిస్టుల వలన తునికాకు వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని వారికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ గురించి తిరిగే వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ వారికి సహకారం అందించినట్లు తెలిస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఆదివాసీ ప్రజలకు నష్టం వాటిల్లకుండా, వారి సంక్షేమం కొరకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 22, ప్రజాజ్యోతి:*

వరంగల్– ఖమ్మం–నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఎన్నికల సిబ్బందికి సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమకు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐ డి ఓ సి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ 7 లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్హులైన అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 70 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 24 వరకు ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో అర్హులైన అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# పోరాట తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న వెంటే విద్యావంతులు ఉంటారు



భద్రాచలం,22 మే, ప్రజాజ్యోతి

ఈనెల 27వ తారీఖున జరగబోయే వరంగల్, నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజారిటీతో గెలుస్తారని భద్రాచలం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ అన్నారు. విద్యావంతులంద రూ కూడా ఆలోచన చేయండి, గత కేసీ ఆర్ ప్రభుత్వంలో మీ అందరి కోసం ప్ర శ్నించి ఎన్నో అవాంత రాలు, ఇబ్బం దు లు ఎదుర్కొన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న. బుధవా రం ప్రశ్నించే గొం తుక తీన్మార్ మల్లన్నను గెలిపించే అవకాశం మీకు వచ్చిం ది. మీరందరూ నిల బడి ఆయన బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని విద్యావంతులను ఆయన కోరారు.

# పర్సా సత్యనారాయణ ఆశయాలతో ముందుకు సాగాలి



మణుగూరు రూరల్, మే 22, ప్రజాజ్యోతి:

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం ఆధ్వర్యంలో శ్రామిక భవన్ కొడిశాల రాములు అధ్యక్షతన 9వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల సమర్పించి, నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ కార్మికుల ఉద్యమ నిర్మాత పరిషత్ సత్యనారాయణ ఆశయాలతో ముందుకు సాగాలని, అందు కు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పాల్వంచ మాజీ ఎమ్మెల్యే. సిఐటియు ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి అధ్యక్షుడు సత్యనారాయణ శత జయంతి ఉత్స వాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని, దేశంలో కార్మికులు కార్మిక సమస్యలపై సమరశీల పోరాటాల సూత్రధారని అటువంటి వారి ఆశ యాల కోసం వారు చేసిన పోరాటాలు అభినందకరమనే అన్నారు. చిన్న తనం నుం డే స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి కమ్యూనిస్టు పార్టీకి ఎన్నో దన్నుగా ఉండి మహా నాయకుడు అని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్. సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు . సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు. సిపిఎం మండల కమిటీ సభ్యులు. ఈశ్వరరావు. పిట్టల నాగమణి. పి నాగేశ్వరరావు సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి వెంకటరత్నం. సుధాకర్ భీమయ్య బొల్లం రాజు కొంతమంది పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళు పంపిణీ



గుండాల, మే 22, ప్రజాజ్యోతి:

గత నెల 15వ తారీకు గుండాల గ్రామంలో వాసవి క్లబ్ గుండాల ఆర్యవైశ్య సంఘం గుండాల ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య హాస్పటల్ ఆధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన సంగతి విధితమే అందులో భాగంగా బుధవారం కంటి పరీక్షలు చేపించుకొని డాక్టర్లు సిఫారసు చేసిన వారికి కండ్లజోళ్లను ఉచితంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్స్ అధ్యక్షులు మానాల వెంకటేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి నర సింహారావు, వాసవి క్లబ్ సభ్యులు మానాల ప్రభాకర్, మానాల ప్రణీత్, మానా ల శ్రవణ్ , గౌరిశెట్టి సత్యనారాయణ, ప్రభాకర్ , తవిడిశెట్టి నాగరాజు, రాంబా బు, ఐత శ్రీశైలం, అయిత నాగమల్లయ్య, అయిత పూజిత్, తాటిపల్లి సత్యం, తాటికొండ వీరన్న, గోలి కిరణ్, ఆర్ఎంపీ వైద్యులు మహమూద్, బాస్కర్, సత్యం ,రాములు ,సతీష్, సోలం సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చర్ల గడ్డ... అక్రమాలకు అడ్డా..!

భద్రాచలం/చర్ల, మే 22, ప్రజాజ్యోతి

ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడమే కాక ఇదే అదునుగా భావించి ఇసుకాసురులు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఇసుక నిల్వలకు ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది. నిత్యం ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ఏనాడూ అధికారులు స్పందించకపోవడం అక్రమార్కులకు అవినీతి అధికారులకు ఉన్న సంబంధాలను తేటతెల్లం చేస్తుంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన ద్వితీయ శ్రేణి అధికారి ఒకరు మండలంలో జరుగుతున్న అక్రమ వ్యాపారాలకు అండగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో చెరువు భూమి ఓ గిరిజనేతరుడికి ధారాధత్వం చేశారని మండలంలో విస్తృత చర్చ నడుస్తోంది. ఆయనకు చేయి తడుపుతే చాలు ఎలాంటి పని అయినా క్షణాల్లో చేసి పెడతారని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో వరద బాధితుల ఇవ్వాల్సిన నిధులలో కూడా అవకతవకలు జరిగాయని అందుకు ప్రధాన సూత్రాదారి ఆయనేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో జరుగుతున్న ఇసుక దందా, మట్టి మాఫియా అంతా ఈయన కనుసైగల్లోనే జరుగుతుందని ఎవరికి ఇవ్వాల్సిన వాటాలు వారికి ఇచ్చేస్తే తాము అడ్డురామని అక్రమార్కులతో చీకటి ఒప్పందాలు చేసుకొని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నాడని కొందరు రాజకీయ నేతలు విమర్శిస్తున్నారు. గతంలో కూడా అవినీతి వ్యవహారంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఆయన చిక్కాడని సమాచారం. ఇప్పటికైనా అవినీతికి పాల్పడుతున్న అధికారులను గుర్తించి సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు.

# ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, జిల్లాలో 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించామని, పోలింగ్ నిర్వహించిన పనులు తీసుకోవాల్సిన చర్యలు పై అవగాహన కల్పించామని తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల పంపిణీ నిమిత్తం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేశామని, సిబ్బందికి అవసరమైన సదుపాయాలన్నీ సమకూర్చాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఈనెల 27న నిర్వహించే పోలింగ్ కు నిబంధనలు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్ మరియు ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి: ఆర్. మధుసూదన్ రెడ్డి

మణుగూరు రూరల్, మే 22, ప్రజాజ్యోతి:



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పినపాక మండలం లోని వివిధ గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీలలో 2 నుండి 5 నెలల వం-కు జీతాలు పెండింగ్ ఉన్నాయని దీనివలన ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చెత్త,చెదారం మధ్య దుర్గంధ వాసనల మధ్య తమ ఆరోగ్యాలను, ప్రాణాలను పణంగా పెట్టి చాలీ,చాలని వేతనాలతో పనిచేస్తూ, పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడుతున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సంబంధిత అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అసలే చాలీ,చాలని వేతనాలతో పని చేస్తున్న వారికి నెలల తరబడి జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి జీతాలు మొత్తం చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయాలలో గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించటానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీ అమలు కోసం ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల చెల్లింపు పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో చోరీకి గురైన సామాగ్రి రికవరీ చేయాలి

**- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**- డీఎం అండ్ హెచ్ఓకి వినతి పత్రం అందజేత**

మణుగూరు రూరల్, మే 22, ప్రజాజ్యోతి:



మణుగూరు ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో చోరీకి గురైన సామాగ్రి రికవరీ చేయాలనీ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆసుపత్రి సందర్శనకు వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధి కారిణి జే వి ఎల్ శిరీషకి బుధవారం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు నాయకత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో దాతలు ఇచ్చిన సామాగ్రితో పాటు కొంత హాస్పిటల్ సామాగ్రి కూడా చోరీకి గురైనట్లుగా వార్తలు వస్తున్నాయనీ దీనిపై సమగ్ర విచారణ జరిపించి సామాగ్రిని రికవరీ చేయాలనీ దాతలకు నమ్మకం కలిగించాలనీ దోషులు ఎంతటి వారైనా ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న కాంటాక్ట్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించే విధంగా, ప్రస్తుతం హాస్పిట ల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ జమ వివరా లతో కూడిన పాస్ బుక్ లు అందజేయాలి, భీమ పథకాలు వర్తింపచేయాలి. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీ యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రగతిశీల మహిళా సంఘం మణుగూరు డివిజన్ కార్యదర్శి రాపర్తి లక్ష్మి , ఉప్పల శివరామకృష్ణ, పెనుగొండ నాగార్జున, పి వై ఎల్ నాయకులు సాధన పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# 15 కేజీల గంజాయి పట్టివేత

బూర్గంపహాడ్, మే 22, ప్రజాజ్యోతి

సారపాక పల్లె ప్రకృతి వనం వద్ద బుధవారం సాయంత్రం బూర్గం పాడు ఎస్సై సుమన్ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించగా ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ సుమన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోటార్ సైకిల్ పై భద్రాచలం వైపు నుండి అనుమాన స్పదంగా అత్యధిక వేగంతో వస్తుండగా అతివేగంతో వెళ్తున్న వాహనాన్ని సారపాక లోని పల్లె ప్రకృతివనం దగ్గర అడ్డగించి ఆపగా ఆ వ్యక్తి దగ్గర ఉన్న బ్యాగులను సోదా చేయడంతో 15. 15 కేజీల గంజాయి ఆ బ్యాగులో లభించాయి దీని విలువ సుమారు 3. 7875 రూపాయలు ఉండొచ్చని అంచనా వేశారు . నిందితుడు తునికి లక్ష్మయ్య (లక్ష్మణ్ ) తండ్రి రాములు, వయసు 23 సంవత్సరాలు కులము ఎస్టి కోయ, వృత్తి కూలి అల్లిగూడెం గ్రామం, చింతూర్ మండలం అతని వద్ద ఉన్న గంజాయి మొత్తం 15. 15 కేజీలు, టీఎస్ 28 జై 9173 నెంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్ ను ఆ ద్విచక్ర వాహనం పై ఉన్న ముగ్గురు వ్యక్తులను వారి వద్ద ఉన్న ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేసి, ముగ్గురి మీద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం





**ఇల్లందు, మే 22, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న ఖమ్మం -వరంగల్ - నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోసం బుధవారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో ఇంచార్జ్, పట్టణ ఉపాధ్యక్షుడు పీవీ కృష్ణారావు ముమ్మర ప్రచారం నిర్వహించారు. 23వ వార్డులో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బుల్లి స్వర్ణ, కొత్తపల్లి సాగర్, నవీన్, తరుణ్, శ్రీను, అ-నూష తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : టీపీసీసీ సభ్యులు దుర్గా ప్రసాద్



**చర్ల, మే 22, ప్రజాజ్యోతి**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చర్ల మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చర్ల మండలంలోని పట్టభద్రులందరిని కలిసి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో మండల, గ్రామ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టి విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు చీమల మర్రి మురళీకృష్ణ, హాజరై మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త, నాయకులు పనిచేయాలని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ప్రతి బూతులో ప్రచారం చేపట్టాలని అన్నారు. పట్టభద్రులందరూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనేక అన్యాయాలపై, అక్రమాలపై, అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిన, తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రామకృష్ణ,తాండవ రాయుడు, పటేల్ వెంకటేశ్వర్లు, భాస్కరరావు, సతీష్, పవన్, మహిళా అధ్యక్షురాలు, ఎంపిటీసీ మడకం పద్మజ, మనోహర్, సోషల్ మీడియా ఇన్చార్జి రాజా, రవి, ఇరప శీను తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్టని మోదీ ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు

**- బీజేపీ సిద్ధాంతాలను ఇతర దేశాలు గౌరవించే స్థాయిలో ఉన్నాయి**
**- కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు**
**- బీజేపీ క్లస్టర్ ఇన్‌చార్జి మార్తినేని ధర్మారావు**



**అశ్వారావుపేట, మే 22, ప్రజాజ్యోతి:**

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ఇతర దేశాలకు గౌరవిస్తున్నాయంటే దేశ ప్రతిష్టను ప్రధానమంత్రి మోడీ ప్రపంచ స్థాయిలో నిలబెట్టడమే కారణమని బిజెపి క్లస్టర్ ఇంచార్జ్ మార్థినేని రామారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎన్నికలలో బిజెపి నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావంతుడు పార్టీ సీనియర్ నాయకుడు ప్రజా సమస్యలపై అవ గాహన ఉన్న మంచి వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అని ఆయనకు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నన్నారు. విద్యావంతులైన మీరు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను దృష్టిలో పెట్టు కొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పట్టభద్రులను ఓటు అడిగే నైతికతేలేదని ఎన్నికలలో పోటీ చేసేందుకు ఓటు వేసిన పట్ట భద్రులను అవమానించేలా బీఆర్ఎస్ పార్టీ వ్యక్తి రాజీనామా చేశారన్నారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి. రమేష్, అసెంబ్లీ కోఆర్డి నేటర్ శ్రీకాంత్ రెడ్డి, జి. శ్రీనివాస్ జె చెన్నారావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ముసలయ్య, శ్యామ్ రాథోడ్, జిల్లాకార్యదర్శి మద్దాలదేవి, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, చిట్టి శ్రావణ్ కుమార్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవులు మృతి



**టేకులపల్లి, మే 22, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని బిల్లుడు తండాలో విద్యుత్ షాక్ తో 3 ఆవులు మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిల్లుడు తండా గ్రామానికి చెందిన భూక్య భీమా, ఆంగోత్ సోమ, అజ్మీర సురేష్ కి చెందిన 3 ఆవులు ఉదయం మేతకు వదిలిపెట్టడం జరిగిందన్నారు. బిల్లుడు తండా సమీపంలో ఉన్న రైతుల బోర్ల కోసం ఏర్పాటు చేసిన స్తంభాల మీద తీగలు గాలికి క్రింద పడడంతో తీగలు ఆవులకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు పేర్కొన్నారు. రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తొలకరి వ్యవసాయం ప్రారంభం సమయంలో దుక్కి దున్నే ఆవులు చనిపోవడం రైతులు దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. ఆవుల విలువ సుమారుగ 1.60 లక్షలు రైతులు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని బిల్లుడు తండా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై ఏఈని వివరణ కోరగా తమ శాఖ ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి మృతి చెందిన ఆవులకు నష్టపరిహారం వచ్చేలా చేస్తామని తెలిపారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**ములకలపల్లి, మే 22, ప్రజాజ్యోతి:**

ఉపాధిహామీ కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర నాయకుడు షేక్ ఉమర్, జిల్లా సహాయ కార్యదర్శి కుంజా కృష్ణ లు డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధిహామీ కూలీల సమస్యలపై సర్వే నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కూలీలకు గడ్డపారలు, పారలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు అందించాలన్నారు. ఉపాధి హామీ కార్డులో ఉన్న వారికి పని కల్పించి, పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన వారికి 50 లక్షల ఏక్షగ్రేషియా చెల్లించాలన్నారు. వారానికి ఒకసారి మాస్టరు స్లిప్పులు,




ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే కార్మికులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం మండల నాయకులు వంకా సురేష్,వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, ముదిగొండ మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి

**- హ్యూమన్‌రైట్స్ మెంబర్ మందాడి సంజీవరావు**

**మణుగూరు, మే 22, ప్రజాజ్యోతి :**

ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జాతీయ వినియోగ దారుల , మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందాడి సంజీవరావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి అనే గర్భిణీ మహిళకు ఆపరేషన్ నిమిత్తం O"పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విషయం తెలుసుకున్న సంజీవరావు బుధవారం మణుగూరు నుండి భద్రాచలం వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు సకాలంలో రక్తదానం చేసి మరోసారి తన మానవత్వాన్ని సామాజిక సేవ స్ఫూర్తిని చాటారు. అనంతరం సం జీవరావు



మాట్లాడుతూ...రక్తదానం చాలా ముఖ్యమైనదని దానివల్ల ఎంతో మంది ప్రాణాలు బ్రతికించ వచ్చని, రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను రక్షించిన వారమవుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో తలసేమియా వ్యాధి గ్రస్తులు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తాను ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీలకు మరియు సర్జరీ, కిడ్నీ పేషెంట్లకు రక్తం అవసరం అవుతుందని ఇతరుణంలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంకులో రక్త దానంకు యువత ముందుకు రావాలి. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదాతలు ముందుకు రాకపోవడంతో బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వల్లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి బ్లడ్‌బ్యాంక్‌లో రక్త నిల్వల కొరత తీర్చాలని సంజీవ్ రావు కోరారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసిన పుడు దాతలు ఎలా ముందుకు వస్తు న్నారో, మిగతా రోజుల్లోనూ అదే విధంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయాలన్నారు.

# నిరుపయోగంగా అంగన్వాడి కేంద్రం

**బూర్గంపహాడ్, మే 22, ప్రజాజ్యోతి:**

నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పరిధి లోని గోమ్మూరు మినీ అంగనవాడి కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇక్కడ కేటాయించిన గో మ్మూరు మినీ అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న పిల్లలు పక్కనే పల్లె దవాఖాన ఉండడంతో సరైన సెక్యూరిటీ వసతుల లేన్నీకపోవడం తో గత పాలకవర్గం, అధికారుల అనుమతితో గో మ్మూరు కాలనీలోని ఐ టి డి ఏ స్కూల్ నందు ఖాళీగా ఉన్న భవనంలోకి మార్చారు. అప్పటినుండి ఈ మినీ అంగన్వాడి కేంద్రం నిరుపయోగంగా మారింది. ఈ అంగన్వాడీ కేంద్ర భవనం, పల్లె దవాఖాన వేరువేరుగా ప్రహరీ నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ఉపయోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



ఐటిసి ద్వారా రిపేర్ చేయిస్తాం.

**– సిడిపిఓ ప్రమీలా**

–మినీ అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మత్తులు చేయడం కోసం ఐటిసికి ప్రతిపాదన పంపించడం జరిగిందని సిడిపిఓ ప్రమీల తెలిపారు. త్వరలో మినీ అంగన్వాడీ కేంద్రం మరమత్తులు నిర్వహించిన అనంతరం అంగన్వాడీని తెరవడం జరుగుతుందన్నారు ప్రస్తుతానికి స్కూల్లోనే అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఎస్సై సుమన్



బూర్గంపహాడ్, మే 22, ప్రజాజ్యోతి:

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని బూర్గంప హాడ్ ఎస్సై సుమన్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక గిరిజన రైతులను ధ్యేయంగా కొందరు ఫర్టిలైజర్ వ్యా పారులు నకిలీ విత్తనా లను అమ్ముతూఉండటంతో సరైన దిగు బడి రాక రైతుల నష్టపోతున్నారని అటువంటి ఫెర్టిలైజర్స్ వ్యాపారులపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిం ది అన్నారు. లైసెన్సు లేకుండా దుకాణాలు నడిపిన రికార్డులు సరియైన పద్ధతిలో మెయింటెన్ చేయలేక పోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులను మోసం చేయడానికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. రైతులు కూడా అనుమతులు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఎస్టేట్స్) బి. వెంకయ్య



మణుగూరు, మే 22, ప్రజాజ్యోతి:

మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా అవసరమైనా 58. 51 హెక్టార్ల ఫారె-స్ట్ ల్యాండ్, 32 హెక్టార్ల రెవెన్యూ లాండ పర్మిషన్ గురించి ఎంఎన్జిఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస చారితో జిఎం ఎస్టేట్స్ బృందం చర్చించారు. అలాగే ఎంఎన్జిఓసి వ్యూ పాయింట్ నుండి మణుగూరుఓసి నందు జరుగు తున్నా ఉత్పత్తి చేసే విధానాన్ని పని స్థలాలను పరిశీలించారు. అనంతరం ఎంఎన్జిఓసి పునరావాస ప్రాంతమైన కొత్త కొండాపురం ఆర్ఆర్ కాలనీ నందు సింగరేణి యాజమాన్యం ఏర్పాట్లు చేసిన రోడ్లు, డ్రైనేజ్లు, ఇతర సౌకా ర్యాలను పరిశీలించారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ తో సమీక్షా సమావేశం నిర్వహించి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ జియాలజీ నుండి మణు గూరు ఏరియా లో అన్నీ ఓసి లకు ఒకటే లీజు తీసుకోవడానికి అవకాశాల గురించి జిఎం(ఎస్టేట్స్) బి వెంకయ్య చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం శ్రీ శ్యామ్ సుందర్, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్జిఓసి శ్రీని వాస చారి, కార్పొరేట్ ఎస్టేట్స్ అధికారి సురేశ్, శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అది కారి బాబుల్ రాజ్, ఏరియా సర్వే అధికారి శైలెందర్ కుమార్, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



భద్రాచలం, మే 22, ప్రజా జ్యోతి

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భద్రాచల పట్టణంలలోని అన్ని వార్డులలో పట్టభద్రుల ఇల్ల దగ్గరికి వెళ్లి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ వలసి నదిగా కోరడమైనది. పట్టణంలోని బూత్ నెంబర్ 230. 231.232 .233 .234 బూతులలో ఒకటవ వార్డు నుండి 20వ వార్డు నెంబర్ వరకు ఇం టింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడదవోలు నాగ బాబు ములిశెట్టి రామ్మోహన్రావ, సూరత్ సుదర్శన్, వ్యాసారపు నాగమణి, బోడ సత్యనారాయణ, ఆవుల సుబ్బారావు,ములిశెట్టి నిఖిల్, క్రాంతి బాబు, ముత్యాల శ్రీనివాస్, ఎం కోటేశ్వరి, దేవరపల్లి వెంకటే శ్వరరావు , సమీరా, అన్నం హరీష్, సాయి లక్ష్మణ్, ఓ సాయి, మోహన్ కృష్ణ అల్లాడి సుబ్బయ్య కనసాని శ్రీనివాస్, పర్వతనేని రవి, పాల్గొన్నారు.

## మొదట ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నని గెలిపించాలి : తెల్లం వెంకట్రావు

**- నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భద్రాచలం నియోజకవర్గ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు, తీన్మార్ మల్లన్న, భద్రాచలం ఎన్నికల కో ఆర్డినేటర్ తోటకూర రవి శంకర్**



భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల కేంద్రంలోని కే కే ఫంక్షన్ హాల్ నందు భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఎమ్మెల్సీ పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ..నల్గొండ,ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ తీన్మార్ మల్లన్న హాజరైనారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ 27వ తారీకున జరిగే పట్టుబద్రులు ఎన్నికలలో మొదట ప్రాధాన్యత ఓటు వేసి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని గెలిపించాలని కోరారు. ఈనాటి నల్గొండ, ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థిగా బరిలో ఉంటున్న తీన్మార్ మల్లన్న స్వాగతం తెలియజేస్తూ సిపిఐ, సిపిఎం, టీడీపీ, టీజెస్, పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ, ఖమ్మం, వరంగల్, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ తీన్మార్ మల్లన్న గారి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ తీన్మార్ మల్లన్న, మిత్రపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పంజాబ్ ఎన్నికల కో - అబ్జర్వర్‌గా ఖాజా గౌస్

ఇల్లందు, మే 22, ప్రజాజ్యోతి:



పంజాబ్ రాష్ట్రంలోని ఆనంద్ పుర్సాహిబ్ పార్లమెంట్ ఎన్నికల కో - అబ్జర్వర్ గా సీనియర్ మైనారిటీ నాయకులు ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ఏఐసిసి మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ఘి నియామక పత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఇల్లందు మైనారిటీ, ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు పంజాబ్ రాష్ట్రంలోని ఆనంద్ పుర్సాహిబ్ పార్లమెంట్ కో అబ్జర్వర్ గా నియమించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, ఐఎన్టియుసి నేత జె. వెంకటేశ్వర్లు, నాయకులు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, ఎల్. కృష్ణ, జాఫర్, మున్నా, అక్తర్, గోపగాని రాజు గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ఐటిడిఏ పీఓ

భద్రాచలం, మే 22, ప్రజా జ్యోతి:



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరి జన కుటుంబాలు వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగాలు దరి చేరవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలి పారు. గిరిజన కుటుంబాలు ప్రతిరోజు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని, ప్రభుత్వం వారు సరఫరా చేయు మంచినీరు పైపులు ఎలాంటి లీకులు లేకుండా జాగ్రత్త వహించవలని, గ్రామపంచాయతీ మరియు పట్టణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంక్స్ శు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకొని, ట్యాంకులపై మూత పెట్టి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ వారికి తెలియజేయలని ఆయన అన్నారు. వర్షాకాలం వర్షపు నీరు మంచినీటిలో కలిసి జంతు కళేబరాలు, చెత్తాచెదారం కలవడం ద్వారా మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. కనుక తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని,పిల్లలు, పెద్దలు భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చాక చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పట్టణాలలో, గ్రామాలలో ఆరుబయట రోడ్డుపై తయారు చేయు తినుబండరాలు ఇతర పదార్థాలు ఇష్టం వచ్చినట్లు తినకూడదని,కూరగాయలు, ఆకుకూరలు శుభ్రం గా కడిగిన తర్వాత మాత్రమే కోసుకొని తినాలని, చిన్నపిల్లలు ఆరు బయట తిరుగునప్పుడు తప్పని సరిగా చెప్పులు వేసుకోవాలని,లేనిచో మట్టిలో ఉన్న చిన్న క్రిములు, నులిపురుగులు ఏలిక పాములు కాళ్ల ద్వారా మరియు చేతుల ద్వారా పిల్లలకు కడుపులోకి వెళ్లి నులి పురుగులు తయారై పిల్లలు తినే ఆహారాన్ని జీర్ణం కాకుండా చేస్తాయని, తద్వారా రక్తహీనత తగ్గి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని, అందుచేత గిరిజన ప్రాంత గిరిజన కుటుంబాలు ఈ యొక్క జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే తప్పనిసరిగా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని, డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇచ్చే సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపండి : బీఆర్ఎస్ శ్రేణులు

భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి



భద్రాచలం పట్టణంలో అన్ని కాలనీల్లో పట్టభద్రులను కలిసి మే 27 న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానె రామ కృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రాడ్యు యేట్ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు ఆకోజుసునీల్ కుమార్, కోటగిరి ప్రబోధ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఉడత రమేష్, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల సూరి బాబు, అయినాల రామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి, పట్టాభి, నరసింహులు, రమా దేవి తదితరులు పాల్గొన్నారు.